# కోటి ఆశలతో
# ప్రారంభమవుతున్న ఏరువాక

- ముందుగానే వచ్చిన రుతుపవనాలు
- చాలా సంవత్సరాల తర్వాత రోహిణి కార్తెల వస్తున్న వర్షాలు
- వ్యవసాయ పనుల్లో మునిగిపోయిన రైతులు



**ఏరువాక** మంచి వర్షాలు కురవాలని, ప్రతి రైతుకు ఆశించిన దిగుబడి రావాలని కోటి ఆశలతో ఏరువాక వ్యవసాయ సంవత్సరం ప్రారంభమవుతుంది. రోహిణి కార్తి తో ప్రారంభమయ్యే వర్షాకాలం వర్షాల కోసం పేద చిన్న కారు సన్న కారు పెద్ద రైతులందరూ కూడా ఎవరికివారు నేలతల్లి నమ్ముకుని పంటలు వేస్తున్నారు. వ్యవసాయం అనుబంధ వృత్తుల వారందరికీ కూడా చేతినిండా పని లభించాలని కోరుకుంటా. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో ప్రాంతాలవారీగా భూసారాన్ని బట్టి రైతులు పంటలు వేస్తున్నారు . చాలావరకు 60 శాతం భూభాగంలో వర్షం ఆధారిత పంటలపైనే నమ్ముకుని పంటలు వేస్తున్నారు. గత నాలుగైదు సంవత్సరాలుగా రైతులు అధిక శాతం వరి ధాన్యం, పత్తి ప డించడం పైనే దృష్టి పెడుతున్నారు. వాటిని అమ్ముకోవడంలో సరియైన గిట్టుబాటు ధర రాక ఆందోళన చెందుతున్నారు. వర్షాకాలం ఖరీఫ్ సీజన్లో ప్రధానంగా తెలంగాణ ప్రాంతంలో ఆరుతడి పంటలైన మొక్కజొన్న, పత్తి, జొన్న అధికంగా పండించగా చిరు పంటలైన కంది, పెసర్లు, బబ్బర్లు , ఉలువలు , నువ్వులు , రాగులు లాంటి పంటలను పండించడానికి రైతులు ఇష్టపడుతున్నారు. సగం వరకు వరి రైతులు ఆయా చెరువుల నీటి లభ్యత ఉన్న ప్రాంతంలో వరి పండిస్తున్నారు. ఏరువాక ప్రారంభం కావడంతో ప్రతి చిన్న పెద్ద రైతులు రుతుపవనాలపై ఎదురుచూస్తున్నారు . చిన్నపాటి వర్షం కురిసిన విత్తనాలు వేయడానికి సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికే రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదించి కావలసిన విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు. ఏరువాక ప్రారంభంతోనే చిన్న చిన్న వర్షాలను దుక్కులను దున్ని విత్తనాలు వేయడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. గతంలో లాగా కాకుండా ప్రస్తుతం ప్రతి రైతు సాంకేతిక పరిజ్ఞానం పైన ఆధారపడి భూసార పరీక్షలు కూడా చేయించుకుని అనుకూలం పైన పంటలు వేయడానికి ముందుకు వస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం ప ం ట ల తో పా ట ు చిరుధాన్యాల పంటలు కూడా వేస్తున్నారు.



భారతదేశంలో జనాభాలో 80 శాతం మంది వ్యవసాయ ఆధారిత పరిశ్రమలపై ఆధారపడి జీవనం చేస్తున్నారు. రెండు రోజుల క్రితమే కేంద్ర ప్రభుత్వం కొన్ని పంటలు దిగుబడులు పైన మద్దతు ధరను ప్రకటించింది. అయినా ఇంకా రైతులను ఆదుకోవాల్సినటువంటి బాధ్యత అవసరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన ఉంది. పంటలు పండించడం ఒకవైపు అయితే వాటిని విక్రయించడం పెద్ద సమస్యగా మారింది. మొదటినుండి కూడా మధ్యధళా రులు ఇందులో ప్రధాన భూమిక పోషిస్తున్నారు. వర్షాకాలం పంటలు వేయగానే చాలామంది గ్రామీణ ప్రాంతా రైతులు వారి వారి గ్రామాలను వదిలి పరిసర ప్రాంతాల్లోని పట్టణాల్లో కెళ్ళి కూలీనాలీ చేసుకుని వారి కుటుంబాలను పోషించుకుంటారు వ్యవసాయం పైన ఆశించినంత లాభాలు రాకపోవడం, వారి పిల్లల చదువులకు భారం కావడం తో ప్రతి కుటుంబంలోని వారు తప్పనిసరిగా వలస కూలీలుగా మారుతున్నారు. ఏరువాక రోహిణి కార్తె ప్రారంభం రోజు పెద్ద పెద్ద రైతులందరూ తమ పశు వులను వ్యవసాయ పనిముట్లను పూజించి మొదటి విత్తనాలు వేయడం ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటలు బాగా పండి దిగుబడి రావాలని కోరుకుంటారు. తెలంగాణ పంటలలో చెరుకు వరి పత్తి పంటలకు ప్రాధాన్యత నిస్తున్నారు.

## తెరుచుకోని పల్లె దవాఖాన..
# గ్రామీణులకు అందని వైద్యం






నవభూమి
జిల్లా అనుబంధం
30 మే,2025 శుక్రవారం | పేజీలు:3
www.epaper.navabhoomi.in


## కొత్తవి సరే... ఉన్న బడుల
# సంగతేంటి?



టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాస్టి రమేష్

**మహబూబాబాద్ టౌన్, మే 29, నవభూమి ,:** విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తామన్న మాటలు పలికే ప్రభుత్వం, ప్రైవేటు విద్యకు పోటీగా ప్రభుత్వ విద్యను తీర్చిదిద్దుతామని హామీలు ఇస్తూ, ఆ హామీల అమలుకు అవసరమైన నిధుల కేటాయింపులో మాత్రం వెనుకడుగు వేస్తుందని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ విమర్శించారు. విద్య రంగంలో గణనీయమైన మార్పులు రావాలంటే నిధుల కేటాయింపు కీలకమైందని, కానీ ఆ దిశగా ప్రభుత్వం ముందడుగు వేయడంలేదని అన్నారు. టీపీటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సీనియర్ నాయకుడు బీ. అంజయ్య జెండా ఆవిష్కరించారు. అనంతరం బలాస్టి రమేష్ మాట్లాడుతూమెనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం బడ్జెట్ కేటాయిస్తామని పేర్కొన్న ప్రభుత్వం, అమలులో మాత్రం దానికి సగానికి కూడా వెళ్లడం లేదని, మాటలకు చేతలకు పొంతన లేదని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం మారిన ప్రతీసారి కొత్తరకం పాఠశాలలను ఏర్పాటు చేస్తూ, ఇప్పటికే ఉన్న ప్రభుత్వ పాఠశాలల స్థితిని మరచిపోతుందని అన్నారు. సమీకృత గురుకులాలు, యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేయడంలో ఉత్సాహం చూపిస్తున్నా, విద్యార్థులను ఎక్కడి నుంచి తీసుకురావాలని రాష్ట్రం భావిస్తున్నదని ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల లేమి ఉండగానే, పట్టణాల్లో భారీ భవనాలు నిర్మించడం విద్య హక్కును ధ్వంసం చేయడమేనని విమర్శించారు. ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలను పరిష్కరిస్తే మాత్రమే విద్యార్థులపై ఉపాధ్యాయుల దృష్టి కేంద్రీకరించగలరని, అలాంటి ప్రశాంత వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని సూచించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై ప్రశ్నించగా సీఎం అసహనం వ్యక్తం చేయడం దురదృష్టకరమని అన్నారు. ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పుడు అదే హామీని మర్చిపోయినట్లు మాట్లాడటం సరికాదని అన్నారు. బడిబాట కార్యక్రమాన్ని కేవలం మొక్కుబడిగా కాకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వాములుగా ఉండేలా నిర్వహించాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ పాఠశాలలు ఉపాధ్యాయులవి మాత్రమే కాదని, అవి సమాజపు భాగమని గుర్తించాల్సిన సమయం ఆసన్నమైందని బలాస్టి రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, ఐలబోయిన సువర్ణ, జిల్లా కమిటీ సభ్యులు బొల్లం శ్రీనివాస్, రాచకొండ ఉపేందర్, కొండం జనార్దన్, జిల్లా కార్యవర్గ సభ్యురాలు సబియా భాను, మండల బాధ్యులు గణపురం బిక్షపతి, ఎస్. లింగారెడ్డి, గుండ్ల విజయకుమార్, శివకుమార్, కదిరె ప్రభాకర్, సజ్జనం విద్యాసాగర్, బాబురావు, కె. వెంకటేశ్వర్లు, మెట్టు విజయ్, జి. అరుణ, విజయరాజ్, బద్రు, మనోహర్, రవీందర్, ఎస్. వెంకటేశ్వర్లు, చిందం శ్రీనివాస్, సి హెచ్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ పుత్రోత్సాహం ఆకాశాన్ని తాకింది



**తుమ్మలపల్లి నవభూమి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పుత్రోత్సాహం ఆకాశాన్ని తాకింది.! తన సతీమణి శ్రద్ధ జితేష్ వి పాటిల్ పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ప్రభుత్వ వైద్యశాలలపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచిన కలెక్టర్ జితేష్ వి పాటిల్ ని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు అభినందించారు.

# కల్వరాళ్ల గ్రామంలో సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన జిల్లా పర్యాటక శాఖ అధికారి



**వీపనగండ్ల మే 30 నవభూమి** వీపనగండ్ల మండల కల్వరాల గ్రామానికి చెందిన పొచమోనీ కురుమయ్య మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో సీఎం రేవంత్ రెడ్డి సహాయ నిధి నుంచి మంజూరు అయిన 21,500 రూపాయల సీఎం సహాయ నిధి చెక్కును నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బూనోది పెంటయ్య పోచమోనీ కురుమయ్య అందజేశారు. ఈ సందర్భంగా పర్యయాటక శాఖ అధికారి కల్వరాళ్ల నరసింహ మాట్లాడుతూ,,, కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల పేదల కోస ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం సహాయం అందిస్తూ ప్రతి ఒక్కరు కి సంక్షేమ పథకాలు మంత్రి జూపల్లి సహాయ సహకారాలతో అందే విధంగా చూస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగపురం తిరుపతయ్య, చింత దయాకర్, కొత్తకోట భాస్కర్, సుగ్రీవుడు, తిరుపతయ్య, దర్గయ్య, మీనిగే బాలరాజు, పాల్గొన్నారు.

# కాలేశ్వరం డైరెక్టర్ కాటం సత్యం ని ఘనంగా సన్మానించిన లైన్స్ క్లబ్ సభ్యులు

**రామగిరి, మే 29 నవభూమి న్యూస్:** రామగిరి మండలం లైన్స్ క్లబ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ సభ్యులు అందరూ కలసి కాలేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కాట%శీ% సత్యం ని గురువారం ఘనంగా సన్మానించడం జరిగింది 12 రోజులు సరస్వతి పుష్కరాలు జరుగగా అక్కడే ఉండి రామగిరి మండలం కు సంబంధించిన ప్రజలకు పార్టీలకతీతంగా వారికి సహాయ సహకారాలు అందించిన ఘనత కాటం సత్యందేనని మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి అన్నారు పార్టీలకతీతంగా లైన్స్ క్లబ్ సభ్యులందరం కలిసి కాటం సత్య%శీ% సన్మానించడం శుభ పరిణామం ప్రజల మన్ననలు పొందడం ప్రతి నాయకుడు అలవాటు చేసుకోవాలి ఏ పదవి వచ్చినా కూడా కాట%శీ% సత్యం లాగా ప్రజల్లో ఉండాలని అందరూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మొలమూరు శ్రీనివాస్, డైరెక్టర్స్ బెల్లం శ్రీనివాస్, కళాధర్ రెడ్డి, సురేష్ బాబు చారి నజీమ్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తెరుచుకోని పల్లె దవాఖాన..

# గ్రామీణులకు అందని వైద్యం

**మంగపేట, మే 29(నవభూమి):** గ్రామీణ ప్రాంతాల నిరుపేదలకు ప్రభుత్వ వైద్యం అందించాలన్న సదుద్దేశంతో పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసినప్పటికీ సత్ఫలితాలు కానరావడం లేదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉప కేంద్రాల లో గతంలో ఏఎన్ఎంలు ఉండేవారు.మంగపేట మండలంలో మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో బుచ్చంపేట, తిమ్మంపేట, చేరుపల్లి, కమలాపురం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. ఉప కేంద్రాలుగా ఉన్న వాటిని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలుగా ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. పల్లె దవాఖానాల్లో ఏఎన్ఎం లతోపాటు రోగులకు చికిత్సలు చేసేందుకు వైద్యాధికారి హెూదాలో మల్టీ లెవల్ హెల్త్ ప్రొవైడర్ (డాక్టర్ )ను ఏర్పాటు చేశారు.మంగపేట మండలంలో ఈ కేంద్రాలు ఎక్కడ కూడా సక్రమంగా పనిచేయడం లేదు.పల్లె దవాఖానాలు ఉదయం నుంచి సాయంత్రం వరకు రోగులకు చికిత్స చేయాలి. గురువారం బుచ్చంపేట గ్రామంలో 10.30 గంటలకు పల్లె దవాఖానకు తాళం వేసి కనిపించింది. అక్కడ డాక్టర్( మల్టీ లెవల్ హెల్త్ ప్రొవైడర్ ) తో పాటు ఏఎన్ఎంలు ఉండాల్సి ఉండగా తాళం ఉండడం గమనార్హం. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున గ్రామాలలో అంటురోగాలు ప్రబలె అవకాశం ఉందని వైద్యాధికారులే అవగాహన



కల్పిస్తుంటారు. గ్రామీణ ప్రాంతాలలోని పల్లె దవాఖానాల ద్వారా ప్రజలకు ఏదైనా జబ్బు పడితే చికిత్స చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఎంతో మంచి ఆశయంతో వాటిని ఏర్పాటు చేస్తే వాటికి తాళాలు తీసే దిక్కు లేకుండా పోతుంది. వారు సక్రమంగా హాజరవుతున్నారా లేదా అని పర్యవేక్షించాల్సిన వైద్యాధికారులు జిల్లా ఉప వైద్యాధికారి తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించడంతో ఎక్కడ పల్లె దవఖానాలు సక్రమంగా పనిచేయడం లేదు.అంటు రోగాలు ప్రబలి వైరస్ ఫీవర్ టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ తదితర వ్యాధులతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం పై నమ్మకం లేకనో ఏమో రోగం వచ్చినప్పుడు ప్రైవేట్ ఆసుపత్రులలో రోగులు కిక్కిరిసి వైద్యం కోసం లక్షలకు లక్షలు ఖర్చు పెట్టుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి పల్లె దవాఖానాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులపై జిల్లా ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. బుచ్చంపేట పల్లె దవాఖాన గురువారం తాళం వేసి ఉన్న విషయంపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని అఖిల ను వివరణ కోరగా అక్కడ పనిచేసే మల్టీ లెవల్ హెల్త్ ప్రొవైడర్ సెలవులో ఉన్నారని, పల్లె దవాఖాన ఎప్పుడు తెరిచి ఉంచే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే చదివించండి

**వీపనగండ్ల, మే 30 నవభూమి** తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని రాష్ట్ర తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. బుధవారం బడిబాట ప్రచార జాతరలో పాల్గొన్నారు.ఈసంధర్భంగా రాజీవ్ చౌక్, అంబేద్కర్ చౌక్ లో ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ,,, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యుటిఎఫ్ తో పాటు తెలంగాణ పౌర స్పందన వేదిక కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు,ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, ఏకరూప దుస్తులు ఉచితంగా ఇస్తారని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడుసార్లు కోడిగుడ్లు, రాగిజావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతాయని తెలిపారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, అత్యున్నత విద్యార్హతలు కలిగిన టీచర్లు ఉంటారని తల్లిదండ్రులకు వివరిస్తామని అన్నారు. తల్లిదండ్రుల ఆశను ప్రైవేటు విద్యా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని,చదువుల నాణ్యతలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయని, సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టం అని, మన ఊరు – మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌళిక వసతుల కల్పన మెరుగైందని అన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, ఏఐ ఆధారిత బోధన, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, లేబరేటరీలతో పాటు ఆటపాటలతో అహ్లాదకరమైన వాతావరణంలో, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో, నిపుణులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని చదువు అందించబడుతుందని,పిల్లల మానసిక ఆరోగ్యానికి, వ్యక్తిత్వ వికాసానికి అనువుగా ప్రభుత్వ పాఠశాలలురూపుదిద్దుకుంటున్నాయని, మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పించి బడికి అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తే తప్పనిసరిగా బడి నిలబడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు ఎస్.రవి ప్రసాద్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి, జిల్లాకార్యదర్సులు హమీద్ ,శ్రీనివాస్ గౌడ్ తిమ్మప్ప, అరుణ ,అనసూయ రిటైర్ ఉద్యోగ సంఘం నాయకులు భద్రాశేనయ్య, రామన్ గౌడు, నారాయణ ,గట్టయ్య భీమయ్య జొల్లు గంగన్న, డి. రాముడు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా బడిబాట ప్రచార యాత్రకు యుటిఎఫ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో స్వాగత పలికారు.



# బలమైన నాయకుడు కాశెట్టి తెలంగాణ ఉద్యమ నాయకుడు రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానం



జన్నారం, నవభూమి :- రాజకీయంలో సవాళ్ళను స్వీకరించే వ్యక్తిత్వం. సాంప్రదాయాన్ని స్వీకరించే మనస్తత్వం, కష్టపడే తత్వం ఇతరులకు సహాయం చేసే మనసు రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకుని విలువలు నిబద్ధతకు నిదర్శంగా నిలిచి బీసీ సామాజిక వర్గానికి వెన్నెముక లాగా సేవలు అందిస్తున్న మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు బాధపెల్లి గ్రామం మాజీ సర్పంచ్ కాసెట్టి లక్ష్మణ్ లక్ష్మి ప్రస్తుతానికి ఆయన మండలంలోని ప్రజలందరికీ తెలిసిన వ్యక్తి గ్రామ సర్పంచ్ గా గ్రామాన్ని అభివృద్ధి పరిచారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఉద్యమ నాయకునిగా పోరాడారు రాజకీయంగా ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం ఆయనది నిరాడంబరానికి నిలువెత్తు నిదర్శనం విశ్వసనీయత మారు పేరుగా ప్రజలు ఆయనను అభిమానిస్తారు. బీసీ సామాజిక వర్గానికి ఒక దిక్సూచిలా మున్నూరు కాపు మండల అధ్యక్షునిగా సేవలు అందిస్తున్నారు ఆయన ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామంలో కమిటీలు ఎన్నుకోబడ్డాయి సంఘ బలోపేతం కోసం కృషి చేస్తున్నారు మండలంలో ఒక బలమైన నాయకుడిగా పేరు ఉంది.

# సాంస్కృతిక కళా శిక్షణా శిభిరాన్ని సందర్శించిన కొల్లాపూర్ సీఐ మహేష్ ఎస్సై హృషికేష్

**వీపనగండ్ల మే 30 నవభూమి** కొల్లాపూర్ పట్టణంలోని మినీ స్టేడియంలో ఈనెల 18వ తేదీ నుండి ప్రారంభమైన సాంస్కృతిక కళా శిక్షణ తరగతులు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో శిక్షణా కేంద్రాన్ని రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ తో కలిసి కొల్లాపూర్ సిఐ మహేష్ మరియు ఎస్సై హృషికేష్ సందర్శించారు. ఈ సందర్బంగా సీఐ మహేష్ మాట్లాడుతూ,,, వేసవిలో సమయాన్ని వృధా చేసుకోకుండా వారిలో కళా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఏదో ఒక ఆక్టివిటీని అలవర్చేందుకు రత్నగిరి ఫౌండేషన్ వారు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని విద్యార్థి, యువతలో సాంస్కృతి క చైతన్యం అవసరమని అన్నారు. వీటివల్ల వారిలో ఆత్మవిశ్వాసానన్ని పెంచుతాయని తెలిపారు . ఎస్సై హృషికేష్‌తో కలిసి పెరిణి నాట్యం,బోనాల కోలాటం,కర్ణాటక సంగీతం,పెయింటింగ్,కేంద్రాలను సందర్శించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత మాజీ ప్రజాప్రతినిధులు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు వున్నారు.








## నాణ్యత ప్రమాణాలు పెంచి

# వినియోగదారులను నిలుపుకోవాలి

**గోదావరిఖని-నవభూమి:** రానున్న రోజుల్లో ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించే విషయంలో ప్రభుత్వ బొగ్గు సంస్థలు డిమాండ్కు తగినట్టుగా నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసేలా సమాయత్తపరిచేందుకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నడుం కట్టింది. ఇందులో భాగంగా కోలిండియా సహా సింగరేణిపై కీలక సమీక్ష సమావేశాన్ని నిర్వహించింది. ఇందులో బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గింపు, నాణ్యత, సరఫరా తదితర అంశాల్లో ఎదురవుతున్న సవాళు ్లు, వాటిపై తీసుకోవాల్సిన చర్యలపై కీలక దిశా నిర్దేశం చేసింది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అధ్యక్షతన ఢిల్లీ నుంచి జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి తరఫున సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ హైదరాబాద్ సింగరేణి భవన్ నుండి ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఎన్ బలరామ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ ప్రగతి, భవిష్యత్తు ప్రణాళికలు తదితర అంశాలపై కూలంకశంగా వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల జీతాలు, సంక్షేమ కార్యక్రమాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా బొగ్గు ఉత్పత్తి ఖర్చు గణనీయంగా తగ్గించాలన్నారు. ఇందుకోసం కార్మిక సంఘాల సహకారాన్ని తీసుకోవాలని, పని సంస్కృతి మెరుగుపరచాలని సూచించారు. అలాగే ఉత్పత్తి ఖర్చు తగ్గింపునకు సింగరేణి అధికారులు, బొగ్గు మంత్రిత్వ శాఖ నిపుణులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కమిటీ ప్రత్యక్షంగా క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతుందని, కమిటీ చేసే ఆచరణాత్మక సూచనలను వెంటనే అమలు జరిపి ఉత్పత్తి ఖర్చును తగ్గించాలని సూచించారు. వినియోగదారులు




సింగరేణి సంస్థకు దూరం కాకుండా ఉండాలంటే నాణ్యతపై కూడా గట్టి దృష్టి పెట్టాలన్నారు. బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్ మాట్లాడుతూ బొగ్గు సంస్థల మనుగడకు కొత్త గనులను పెంచుకోవడం అత్యంత అవసరమని, అలాగే ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం ద్వారా వినియోగదారులకు బొగ్గు ధర అందుబాటులోకి తీసుకురావొచ్చని, దీంతో అంతిమంగా విద్యుత్ ఉత్పత్తి వ్యయం కూడా తగ్గి ప్రజలకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆయన కోల్ ఇండియా గనులతో పాటు సింగరేణి గనుల పనితీరును, సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించారు. సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు(ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ రావు (ఆపరేషన్స్), కె.వేంకటేశ్వర్లు (పి అండ్ పి, పా), ఈడీ ఎస్డీఎం.సుభాని తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**వేములవాడ-నవభూమి:** నియోజవర్గంలోని అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. మంగళవారం రెండో విడత క్రింద వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆయా గ్రామాల ప్రజలకు 371,వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లి గ్రామంలోని ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్ లో ఆయా గ్రామాల ప్రజలకు 333 ఇందిరమ్మ ఇండ్ల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉత్తర్వులు విప్, కలెక్టర్ తో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. నియోజకవర్గం లో మొత్తం 3500 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. వేములవాడ నియోజకవర్గం లోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని ఉద్దేశంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని అదనంగా ఇవ్వాలని కోరానని దీంతో ఆయన వెంటనే స్పందించి 1750 మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారని గుర్తు చేశారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం త్వరితగతిన ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు, రూ.20 వేల కోట్ల రైతు రుణమాఫీ, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, తదితర పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని వివరించారు. పారదర్శకంగా ప్రభుత్వం నిధుల విడుదల ప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే స్వయంగా ఫోన్ చేయాలని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు. 4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ వేములవాడ అర్బన్ మండలంలో 371మందికి, రూరల్ మండలంలో 333 మంది లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని,400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు,ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని , నిర్మాణానికి అవసరమైన ఇసుక మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని తెలిపారు. ఇంటి నిర్మాణానికి ఒక్కో దశలో అవసరమైన ఇసుక కోసం సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి, తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. రవాణా ఛార్జీలు చెల్లించాలని కలెక్టర్ సూచించారు. 30 రోజుల లోగా నిర్మాణ పనులను లబ్ధిదారులు ప్రారంభించని పక్షంలో మంజూరు చేసిన ఇండ్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడి హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి లక్ష్మీరాజ్యం,మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్, ఎంపీడీఓ రాజీవ్ మల్హోత్రా, తహసిల్దార్, అర్బన్ మండల అధ్యక్షులు పిల్లి కనకయ్య, సంబంధిత అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తో పాటు తదితరులు ఉన్నారు.

